14–03–2023,
అమరావతి.

ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం (14–03–2023) సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను అమరావతి సచివాలయం పబ్లిసిటీ సెల్ లో పాత్రికేయులకు వివరించిన రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, బి.సి.సంక్షేమం మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ......

# ఆస్కార్ సాధించిన నాటు...నాటు.. పాట రూపకల్పన చేసినవారికి, ఆర్ఆర్ఆర్ యూనిట్‌కు కేబినెట్ అభినందనలు.
తెలుగు పాటకు లభించిన అరుదైన గౌరవంగా పేర్కొన్న కేబినెట్.
సంగీత దర్శకుడు, రచయిత, దర్శకుడు, నటులు.. ఇలా మొత్తం టీంను అభినందించిన కేబినెట్.

# విశాఖపట్నంలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు ఘనవిజయం వెనుక ముఖ్యమంత్రి కృషిని కొనియాడిన మంత్రులు.
ప్రభుత్వ విశ్వసనీయత, పనితీరుకు ఈ సదస్సు అద్దం పట్టిందన్న మంత్రివర్గ సభ్యులు.
ముఖ్యమంత్రిని ప్రశంసిస్తూ తీర్మానం పెట్టిన మంత్రి ధర్మాన ప్రసాదరావు.
హర్షధ్వానాలతో ఆమోదించిన మంత్రివర్గ సభ్యులు.
ఆర్ధిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌నూ అభినందించిన మంత్రివర్గం.

# వచ్చే నెల ఏప్రిల్ 3న పెన్షన్లు పంపిణీ.
ఏప్రిల్ 1న బ్యాంకులకు సెలవు, రెండువ తేదీన ఆదివారం కావడంతో మూడో తేదీన పెన్షన్లు పంపిణీ.

# ఆంధ్రప్రదేశ్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబల్ యాక్ట్ –2019 సవరణలకు సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లుకు కేబినెట్ ఆమోదం.

# ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ అండ్ ట్రైబల్ సబ్ ప్లాన్ (ఆర్ధిక వనరుల ప్రణాళిక, కేటాయింపు మరియు వినియోగానికి సంబంధించి) యాక్ట్ –2013 సవరణలకు సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లుకు కేబినెట్ ఆమోదం.

# సంక్షేమహాస్టళ్లలో విద్యార్ధులకు మెరుగైన సౌకర్యాలు, వసతులు కల్పించేందుకు మరింత సూక్ష్మస్ధాయిలో పర్యవేక్షణ నిమిత్తం ప్రస్తుతం ఉన్న అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ల సేవలను మరింత విస్తృతంగా వినియోగించుకునేందుకు నిర్ణయం.
ఇందులో భాగంగా సంక్షేమశాఖల్లో ప్రస్తుతం ఉన్న అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ల( సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్)ను క్లస్టర్ల వారీగా నియామకాలుకు గ్రీన్ సిగ్నల్.
మూడు మండలాలను ఒక క్లస్టర్‌గా నిర్ణయించి... ఏడాది కాలపరిమితితో ఒక అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్‌ను నియమించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం.

# ఆంధ్రప్రదేశ్ స్టేట్ షెడ్యూల్డ్ క్యాస్ట్ కమిషన్ ఛైర్మన్, సభ్యుల పదవీకాలానికి సంబంధించి... ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ క్యాస్ట్ యాక్టు 2019 సవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం.

ఛైర్మన్, సభ్యుల పదవీకాలాన్ని మూడు సంవత్సరాల నుంచి రెండు సంవత్సరాలకు మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం. పదవీకాలం ముగిసిన తర్వాత కూడా అదనంగా మరో రెండేళ్లు పొడిగించేలా మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం.

# ఆంధ్రప్రదేశ్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కమిషన్ పదవీకాలానికి సంబంధించి... ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ యాక్టు 2019 సవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం.
కమిషన్ పదవీకాలాన్ని మూడు సంవత్సరాల నుంచి రెండు సంవత్సరాలకు మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం. పదవీకాలం ముగిసిన తర్వాత కూడా అదనంగా మరో రెండేళ్లు పొడిగించేలా మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం.

# ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీస్ కమిషన్ యాక్టు 1998 సవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం.
కమిషన్ పదవీకాలాన్ని మూడు సంవత్సరాల నుంచి రెండేళ్లకు మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం.
పదవీకాలం ముగిసిన తర్వాత కూడా అదనంగా మరో రెండేళ్లు పొడిగించేలా మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం.

# కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శక నియమావళిని అనుసరించి వక్ఫ్ రూల్స్ సవరణకు కేబినెట్ ఆమోదం.

# ఏపీ మహిళా కమిషన్ పదవీకాలానికి సంబంధించి ఏపీ వుమెన్ కమిషన్ యాక్టు –1998 సవరణలకు కేబినెట్ ఆమోదం.
మహిళా కమిషన్ టెన్యూర్‌ను ఐదు సంవత్సరాల నుంచి రెండేళ్లకు మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం.

# ఏపీ గ్రామ సచివాలయాలు మరియు వార్డు సచివాలయాలు –2022 ఆర్డినెన్స్‌కు బదులుగా ఏపీ గ్రామ సచివాలయం, వార్డు సచివాలయాల–2023 బిల్లు ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం.

# ఏపీ కార్ల్– పులివెందులలో అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీ సైన్స్ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం.
ద మిల్క్ ప్రొక్యూర్‌మెంట్( ప్రొటెక్షన్ ఆఫ్ ఫార్మర్స్) అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సేఫ్టీ ఆఫ్ మిల్క్ స్టాండర్డ్స్ బిల్లు –2023 ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం.
ఈ బిల్లు ద్వారా పాల సేకరణకు సంబంధించి పాడి రైతుల ప్రయోజనాలతో పాటు వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడమే లక్ష్యం.

# ఆంధ్రప్రదేశ్ మీడియా అక్రిడిటేషన్ రూల్ –2019కు మార్పులు చేస్తూ... సమగ్ర నూతన విధానానికి సంబంధించిన ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం.

# జిల్లా గ్రంథాలయ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 ఏళ్లు నుంచి 62 ఏళ్లకు పొడిగిస్తూ... ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీస్ యాక్టు –1960ను సవరిస్తూ... ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీస్ అమెండ్‌మెంట్ ఆర్డినెన్స్ –2022 ప్రతిపాదలకు కేబినెట్ ఆమోదం.

# ఎయిడెట్, ప్రైవేటు ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది పదవీ విరమణ వయస్సును 60 ఏళ్లు నుంచి 62 ఏళ్లకు పొడిగిస్తూ... ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ యాక్టు

–1982ను రీప్లేస్ చేస్తూ... ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ ఆర్డినెన్స్ –2022 ప్రతిపాదలకు కేబినెట్ ఆమోదం.

# ప్రభుత్వ హైస్కూళ్లలో నైట్ వాచ్‌మెన్‌ల నియామకానికి కేబినెట్ ఆమోదం.
మొత్తం 5388 హైస్కూళ్లలో పేరెంట్స్ కమిటీద్వారా వాచ్‌మెన్‌ల నియామకం.
ఒక్కొక్కరికి రూ.6వేల గౌరవ వేతనాన్ని టీఎంఎఫ్ నుంచి చెల్లించాలని నిర్ణయం.

# ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ డెలివరీ గ్యారంటీ ఆర్డినెన్స్‌ను–2022ను రీప్లేస్ చేస్తూ... ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ డెలివరీ గ్యారెంటీ బిల్లు– 2023కు కేబినెట్ ఆమోదం.

# వైయస్సార్ స్టీల్ కార్పొరేషన్‌కు నీటిసరఫరాకు అవసరమైన పైప్‌లైన్ ఏర్పాటుకు కావాల్సిన 29.67 ఎకరాలను కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం. దీంతోపాటు నాలుగులైన్ల రహదారి నిర్మాణానికి అవసరమైన 78.46 ఎకరాల భూమిని కూడా కేటాయించాలన్న ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం.

# నూతన ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 2023–27కు కేబినెట్ ఆమోదం.

# ఆంధ్రప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్ వేస్ అభివృద్ధి కోసం ఇన్‌లాండ్ వాటర్ వేస్ ఆథారిటీని ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన ఆంధ్రప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ బిల్లు –2023 ప్రతిపాదలకు కేబినెట్ ఆమోదం.

# మున్సిపల్ యాక్టు సవరణలకు సంబంధించి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టేందుకు అవసరమైన సవరణలకు కేబినెట్ ఆమోదం.

# అమలాపురం కేంద్రంగా అమలాపులం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదలనకు కేబినెట్ ఆమోదం.
రెండు పట్టణ స్థానిక సంస్థలు, 120 రెవెన్యూ గ్రామాలతో కూడిన 11 మండలాలతో కలుపుకుని మొత్తం 896.16 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఏర్పాటు కానున్న అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ.

# ఏపీ లెజిస్లేచర్ సెక్రటేరియట్‌లో సెక్రటరీ జనరల్ పోస్టు భర్తీకి కేబినెట్ ఆమోదం.
లోక్‌సభ, రాజ్యసభలలో పదవీవిరమణ చేసిన లేదా ప్రస్తుతం సర్వీసులో ఉన్న సెక్రటరీ జనరల్ ఈ పోస్టుకు అర్హత.

# కొత్తగా ఏర్పాటు చేసిన 6 మండలాలు(అనపర్తి, పిడుగురాళ్ల, మైదుకూరు,మైలవరం, ఉదయగిరి, నిడదవోలు)లో అవుట్ సోర్సింగ్ విధానంలో మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ భర్తీ చేయడానికి కేబినెట్ ఆమోదం. 18 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్.

# ఆంధ్రప్రదేశ్ అడ్వొకేట్ వెల్ఫేర్ ఫండ్ యాక్ట్ –1987 సవరణలకు కేబినెట్ ఆమోదం.

# రిజిస్ట్రేషన్ సేవలకు ఇ–స్టాంపింగ్ విధానాన్ని ప్రవేశపెడుతూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం.

# తప్పుడు రిజిస్ట్రేషన్లను నివారించడానికి అవసరమైన ప్రతిపాదనలతో రిజిస్ట్రేషన్ యాక్టు –1908 కు సవరణకు కేబినెట్ ఆమోదం.

# ఎక్సైజ్ చట్టం సవరణకు కేబినెట్ ఓకే.

# ఆంధ్రప్రదేశ్ ఛారిటబుల్ అండ్ హిందూ రిలీజియస్ ఇనిస్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్స్ యాక్టు –1987 ప్రకారం అన్ని దేవస్థానాల బోర్డులలో ఒక నాయీ బ్రాహ్మణుడ్ని సభ్యుడిగా నియమించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం.

# దేవాలయాల్లో క్షురకర్మలు చేస్తున్న నాయీబ్రాహ్మణులకు  కనీసం నెలకు రూ.20వేలు కచ్చిత కమిషన్ అందించాలన్న ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం. కనీసం వంద పనిదినాలు ఉన్న క్షురకులు ఇది వర్తింపు.

# పట్టాదార్ పాస్‌బుక్స్ ఆర్డినెన్స్ 2023 సవరణకు కేబినెట్ ఆమోదం.

# ఆంధ్రప్రదేశ్ డాటెడ్ ల్యాండ్స్ (అప్‌డేషన్ ఇన్ రీసెటిల్మెంట్ రిజిస్ట్రేషన్) ఆర్డినెన్స్ –2022 లో సవరణలకు కేబినెట్ ఆమోదం.

# మచిలీపట్నంలో 220 గజాల స్థలం మదరసాకు కేటాయింపు.